నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

శనివారం 18 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 18, 2023 | NALGONDA | పేజీలు PAGES : 12

# 20న జిల్లాకు సీఎం కేసీఆర్



- నకిరేకల్, నల్లగొండల్లో బహిరంగ సభలు
- ఎమ్మెల్యేలు చిరుమర్తి, కంచర్ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- పెద్ద ఎత్తున తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్న జనం

10లో..

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మరోసారి నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 20న నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గాల్లో జరిగే ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. సీఎం కేసీఆర్ సభల కోసం ఇప్పటికే ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. సభాస్థలం చదునుతోపాటు ఇతర పనులు పూర్తి కావచ్చాయి. మరోవైపు సభకు పార్టీ నేతలు, శ్రేణులు విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నారు. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సన్నద్ధమవుతున్నట్లు సంకేతాలు ఉన్నాయి. సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లపై దృష్టి సారించారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 17(నమస్తే తెలంగాణ)*

# పచ్చని ఎవుసంపై కాంగ్రెస్ కడుపు మంట

## సాగుకు 3 గంటల కరెంట్ చాలట!



10 హెచ్‌పీ మోటర్లు వాడాలంటున్న రేవంత్‌రెడ్డి

వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా అహంకార పూరిత వ్యాఖ్యలు

- చిన్న, సన్నకారు రైతులపై భారం మోపే కుట్ర
- ఒక్కో 10హెచ్‌పీ మోటర్‌కు అదనంగా రూ.లక్ష ఖర్చు
- జిల్లా రైతులపై రూ. 2,240 కోట్లకు పైగా అదనపు భారం
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ వ్యాఖ్యలపై రైతన్నల మండిపాటు

6లో..

**వ్యవసాయానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంట్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న అడ్డగోలు వాదనలపై జిల్లా రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది.** వ్యవసాయ రంగం, దాని అవసరాలు, కరెంట్, భూగర్భ జలాలు, పంపు మోటర్లు, వాటి వాడకం ఇలా ఎందులోనూ కనీసం అవగాహన లేదన్నట్లుగా రేవంత్‌రెడ్డి పూటకో తీరుగా మాట్లాడుతుండడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. ముందు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్‌రెడ్డి దాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరో కొత్త పల్లవి అందుకున్నారు. ప్రస్తుత వ్యవసాయ రంగంలో సాధ్యమే కాని 10హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటర్లు వాడితే మూడు గంటలు చాలదా అని మరో ట్విస్టును ముందుకు తెచ్చారు. వ్యవసాయంలో ఎంత సామర్థ్యం ఉన్న మోటర్లు వినియోగిస్తారు? స్థానికంగా అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను బట్టి ఆ నీటిని తోడేందుకు ఎంత సామర్థ్యం గల మోటర్లు వాడాలి? ఇలాంటి విషయాలు అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి తన డొల్లతనాన్ని ప్రదర్శిస్తున్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ విజన్‌తో గాడిలో పడిన వ్యవసాయాన్ని ఆగం చేసేందుకు ఇప్పటి నుంచే రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని రైతులు అనుమానిస్తున్నారు. మూడు గంటల కరెంట్ ఎలా సరిపోతుందని ప్రశ్నిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్ల భారం ఎలా భరిస్తారని నిలదీస్తున్నారు. ఉన్న మోటర్లను పక్కనేసి 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటే కనీసం ఒక్కో మోటరుపై ఒక్కో రైతు లక్ష రూపాయల అదనపు భారం మోయాల్సిందే. ఇలా చూస్తే జిల్లాలోనే రైతాంగంపై రూ.2,240 కోట్లకుపైగా భారం పడనుంది. ఇవన్నీ ఏమీ ఆలోచించని రేవంత్‌రెడ్డి ఉచిత కరెంట్‌పై అడ్డగోలుగా మాట్లాడడం తగదని రైతులు హెచ్చరిస్తున్నారు.

*–నల్లగొండ ప్రతినిధి, నవంబర్17(నమస్తే తెలంగాణ) :*



సూర్యాపేటలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# మ్యానిఫెస్టో ఎన్నిసార్లు మార్చినా కాంగ్రెస్ ఖతమే

10లో..

- ఆ పార్టీ గెలిచేది లేదు.. సచ్చేది లేదు..అందుకే గాలి హామీలు
- కాంగ్రెస్‌పై మండిపడిన మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- 21న సీఎం కేసీఆర్ సూర్యాపేట పర్యటన కోసం స్థలాల పరిశీలన
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 సీట్లు బీఆర్ఎస్‌వేనని వెల్లడి

'ఎలాగైనా అధికారంలోకి రావాలనే దురాలోచనతో కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన మ్యానిఫెస్టోను మార్చింది. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను కాపీ కొడుతూ వాటినే కొనసాగించేలా మ్యానిఫెస్టోను రూపొందించింది. కాంగ్రెస్ ప్రచారాల్లో ప్రజల నుంచి స్పందన కరువవడమే ఇందుకు కారణం. ఎన్నిసార్లు మ్యానిఫెస్టోలు మార్చినా కాంగ్రెస్ ఖతం అవడం ఖాయం' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఈ నెల 21న సూర్యాపేటలో సీఎం కేసీఆర్ పర్యటనను పురస్కరించుకొని శుక్రవారం ఆయన సభ ఏర్పాటు కోసం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తొలుత ఆరు గ్యారెంటీల పేరిట, ఇప్పుడు 42 పేజీలతో మ్యానిఫెస్టో తెచ్చిందని, అది ఫోర్ ట్వంటీ మ్యానిఫెస్టో అని ఎద్దేవా చేశారు. సాధ్యం కాని హామీలతో ఆ పార్టీ వచ్చేది లేదు, సచ్చేది లేదని విమర్శించారు.

*–సూర్యాపేట, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ)/సూర్యాపేట టౌన్*

# టీపీసీసీ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి రాజీనామా

- టికెట్ ఇస్తానని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆవేదన
- నేడు హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు వెల్లడి



రాజీనామా లేఖను చూపిస్తున్న అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి

2లో..

# ఎంఐఎం మద్దతు బీఆర్ఎస్‌కే

- సీఎం కేసీఆర్‌తోనే మైనార్టీలకు రక్షణ, సంక్షేమం
- నల్లగొండలో మరింత అభివృద్ధికి కంచర్లను గెలిపించాలి
- విలేకరుల సమావేశంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియొద్దీన్
- మైనార్టీల సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి : కంచర్ల భూపాల్‌రెడ్డి

3లో..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియొద్దీన్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

# రాజగోపాల్ రెడ్డి అహంకారానికి మూల్యం తప్పదు

- దళితుడినైన నాపై విమర్శలు చేస్తున్నారు
- బీఆర్ఎస్ కార్యకర్తలను తొక్కుకుంటూ వెళ్తాననడం సరైంది కాదు
- విలేకరుల సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

10లో..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య